ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	విజయవాడ ద్వారా రు. న. పై.	పోస్టు ద్వారా రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

C.T.L (కామన్‌వెల్త్ ట్రస్టు లిమిటెడ్) కాలికట్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన బనియన్లకు
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2.

సంపుటి 4 :: సంచిక 339 | విజయవాడ, జూన్ 12, 1964 శుక్రవారం | 6 పేజీలు :: 8 నయాపైసలు

విజయవాడ పట్టణంలో భయోత్పాత వాతావరణం

ఏ క్షణాన ఎక్కడ చిచ్చు రగులుకొంటుందో నవే గుండెదడతో పౌరుల కలవరపాటు

పోలీసులచే 12 మంది అరెస్టు: దోషులపై కఠినచర్యలు

గైకొనాలని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 11— విజయవాడలో ఘోరమైన అగ్నిప్రమాదం జరిగి 24 గంటలు దాటినప్పటికి పట్టణంలో పలు ప్రాంతాలలో జలు ఏ క్షణాన ఏం దారుణం జరుగుందో అనే భయోత్పాతంతో కలతజెందుతూనే వున్నారు. కొన్ని ప్రాంతాలలో పాక్షికంగా శాశ్వతంగా సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు, మరి కొన్ని ప్రదేశాలలో స్వచ్ఛందంగా కాపలాలు కాస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్నటి అగ్నిప్రమాదం గురించి ప్రస్తావించి, వదంతులే నిజమయి అంతకంటె ఘోరమైన సత్వం మరొకటి వుండబోదని, ప్రభుత్వంతప్పక చర్యలు గైకొని దోషులను నిర్దాక్షిణ్యంగా శిక్షించాలనిన్నారు.

విజయవాడ పట్టణం నిన్న విదురపోయి ప్రజలు తమ సామానులను బయటపెట్టి దంచే అతిశయోక్తి కాదు బావాజీపేట, అలస్యంగానే కాలం గడిపారు. సీతన్నపేట, బాడవ, అజిగర్ కాలనీ అగ్నిమాపకదళం కేంద్రానికి కి సీతారాంపురం, కస్తూరిబాయిలపేట ప్రాంతాలు, ఇంచిపేట మున్నగు ప్రాంతాలు ఆకస్మికంగా కాపలాఏర్పాటుచేసుకొన్నారు. పట్టణమంతా పోలీసు వారు పికెటింగ్ చేసి కూడా చేశారు. ఆదివారం ఉదయం ధాదాపు సగం నగరాన్ని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వ్యవసాయి పలింద నివారించ దానికి నిన్న రాత్రి కొన్ని లేదని అ వారుగా అ పేటలో ప్రకాశరావు, వందలమం నీళులీక్కిరరావు పేటలో నేడు

అధికారుల ధనం

కోల్పోయిన వారికి మునిసిపల్ లోను, తదితర భవనాలలోను పునరావాసం కల్పించబడుతున్నదని. శేషం ప్రమాదవార్తతో జరిగినదేగా అర్థిక సహాయం ఇచ్చినట్టు కూడా లని ఎవరో చేసిన పనికాదని కలెక్టర్ తెలియజేశారు. ఇప్పుడు పోలీస్ వల్ల వెల్లడియనదని అధికారులు దోపిడి కూడా నిమ్నద్దిగా వున్నది. ప్రాణ ఈ అగ్ని ప్రమాదం నిన్న జరిగిన సమాచార మేమీ తెలియలేదు. దించిన స్థలానికి నేటి ఉదయం పోలీస్ సూపరింటెండెంట్ వద్ద నుంచి కలెక్టర్, సబ్‌కలెక్టర్, పోర్టు కూడా ఈ విషాద సంఘటనకు సంబంధించిన డెంట్, అసిస్టెంటు పోలీసు సమాచారం ప్రభుత్వానికి అందింది. తదితర పోలీసు ఉన్నతాధికారులు జరిపారు.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటన వెనుక కమ్యూనిస్టుల చర్య వున్నట్టు ఒక అరోపణ జరుగుతోందని ఈ అగ్ని ప్రమాదం సంభవించిన స్థలంలో పెట్రోలు తాటాకు పుల్లలు పుష్కలంగా లభించినట్టు తెలుస్తున్నది. అయన ఇంధనం అందుల

1964 జూన్ 12 శుక్రవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ తదియ
తదియ : రా॥ 11.25
పునర్వసు : రా॥ 9.39
వర్జ్యం: ఉ॥ 7.10 నుంచి 8.42 వరకు
దు॥ 5.00 ,, 6 28 ,,

1964 జూన్ 13 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ చవితి
చవితి : రా॥ 8.43
పుష్యమి : రా॥ 7.43
వర్జ్యం : లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కొరకరాని కొయ్య

లావోస్ సమస్య అగ్ర రాజ్యాలకు రానురాను కొరకరాని కొయ్యగా తయారవుతున్నది. బహుశా ఆగ్నేయాసియాలో ఇరువైపులనిశ్చిత వ్యవస్థ, గందరగోళం మరే ప్రాంతంలోను లేవేమో. అగ్రరాజ్యాలు తమలో తాము ఒక సమాధానానికి త్వరలో రాని పక్షంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా తయారయ్యే ప్రమాదం తప్పక పోవచ్చు.

పటుస్థవర్గం సేనల అధీనంలో వుంటున్న జార్స్ మైదానాన్ని పాథెట్‌లావో సైన్యం ఇటీవల ఆక్రమించుకున్ననాటి నుంచి లావోస్ సంక్షోభం తీవ్ర రూపం ధరించింది. గడచిన ఇరవై రోజులు గా జ్స్ మైదానంలో గస్తీ చర్యలు అమెరికన్ [illegible] చెబుతున్నారు. [illegible] అనుమతించలేదని, [illegible] దీని ఆపుచేయవలసిందని సౌవన్న ఫౌమా ఆదేశించారు.

ఈ విషయంలో తటస్థ వర్గానికి చెందినవారైనప్పటికీ ప్రధాని సౌవన్న ఫౌమాకు, జనరల్ కాంగ్‌లీకి అభిప్రాయ భేదాలు కలిగినట్టు తోస్తుంది. అమెరికా మరిన్ని జెట్ యుద్ధ విమానాలను పంపించాలని, శత్రు స్థావరాలను ధ్వంసం చేయాలని కాంగ్‌లీ కోరుతుండగా, గస్తీ చర్యలను సయితం ఆపుచేయాలని ప్రధాని ఫౌమా నిన్న ఆదేశించారు. గస్తీ చర్యల ఆవశ్యకత ఇంకా తీరలేదని అమెరికా భావిస్తున్నది. పాథెట్‌లావోతో కఠినంగా వ్యవహరించాలని కోరుతున్న మితవాద వర్గానికికూడా ప్రధాని ఫౌమా నిర్ణయం ఆగ్రహం కలిగించవచ్చు. ఆయన వైఖరిపట్ల ఆగ్రహం వల్లనే గడచిన ఏప్రిల్‌లో మితవాదా సైనిక నాయకులు తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని వశపరచుకొనడం జరిగింది. ఇప్పుడుకూడా వారు అటువంటి అఘాయిత్యమేదైనా తలపెట్టే ప్రమాదం లేకపోలేదు.

అయినప్పటికి, ప్రధాని సౌవన్న ఫౌమా నిర్ణయం ప్రస్తుత పరిస్థితులలో సముచితమైనదనే భావించాలి. మితవాద వర్గంగాని, అమెరికాగాని పాథెట్‌లావోను కవ్వించడం ప్రమాదకరం. గత ఆదివారం నాడు ఒక అమెరికన్ విమానాన్ని పాథెట్‌లావో సైన్యం కూల్చివేసింది. గస్తీ చర్యలను సాగించిన స్క్వాడ్రన్‌లో సంఘర్షణలు జరగడం, అటు ఉత్తర వియత్నాం, చైనా, ఇటు అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి దిగడం తప్పదు.

ఈ విపత్పరిణామాన్ని వారించడానికి ఇదివరలో జెనీవాలో సమావేశమైన పద్నాలుగు రాజ్యాలు తిరిగి సమావేశం కావడం అవసరం. అమెరికా మినహా దాదాపు మిగతా రాజ్యాలన్నీ ఇందుకు సుముఖంగానే వున్నాయి. ఆరు రాజ్యాల సమావేశం ముందుగా జరగాలన్న పోలిష్ ప్రతిపాదనను రష్యా బలపరుస్తుండగా చైనా వ్యతిరేకిస్తున్నది. అమెరికా, చైనాలు పాల్గొనని ఈ చిన్న సమావేశం బహుశా సాధించగలిగేదేమీ వుండదు. ఆ రెండింటితోసహా విస్తృత సమావేశం జరగడమే సమంజసం.

లావోస్ సమస్య ఆగ్నేయాసియాలో శాంతికి భంగకరంగా పరిణమించకుండా నివారించడానికి, దాని స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి అక్కడ సమర్థమైన తటస్థ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పరచాలి. మూడు వర్గాలకు సమాన ప్రాతిపదికపై వుండే విధంగా అతివాద, మితవాద, తటస్థ సైన్యాలనుకూడా ఒకే సైన్యంగా పునర్నిర్మించడం కూడా అవసరం. ఇందుకు ఒక సమగ్ర పథకాన్ని తయారుచేయడానికి, లావోస్ తాటస్థ్యాన్ని రక్షించడానికి 1962లో జరిగిన విధంగా మరొక సమావేశం జరగడంతప్ప మరొక మార్గం లేదు.

ప్రతి పంచాయతీకి రేడియో సెట్ ఏర్పాటు

తృతీయ ప్రణాళిక ఆఖరుకు జరుగనున్నట్టు శ్రీ లూథర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 11—

తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పంచాయతీకి ఒక రేడియో సెట్టు సప్లయి చేయడానికి సంకల్పించినట్టు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ పేర్కొన్నారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతానికి ప్రతి గ్రామానికి ఒక రేడియో సెట్టు సమకూర్చడానికి సంకల్పించినట్టు శ్రీ లూథర్ తెలిపారు.

స్థానిక అమెరికన్ సాంస్కృతిక కేంద్రంలో శ్రీ నరేంద్ర లూథర్ నిన్న ప్రసంగిస్తూ, రేడియోలు కొనుగోలు చేసుకోలేని పేదల సౌకర్యార్థం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో తంత్రీ ప్రసారాలు ప్రారంభించే ప్రతిపాదన కలదని వెల్లడించారు.

కొత్త పద్ధతి ప్రారంభించాక ప్రజలు స్థానిక కార్యక్రమాలను నెలనెలా చందాలు చెల్లించి వినగలుగుతారని శ్రీ లూథర్ వివరించారు.

రేడియో ప్రాముఖ్యాన్ని శ్రీ లూథర్ వర్ణిస్తూ, అంతర్జాతీయ వైజ్ఞానిక సంస్థ 1953లో నిర్వహించిన సర్వేలో ఇండియాలో ప్రతి పెయ్యిమందికి నాలుగు రేడియోలు వున్నట్టు పేర్కొన్నదన్నారు. ప్రతి 20 మంది ఒక రేడియో వుండాలని ఆ సంస్థ సిఫారసు చేసినట్టు ఆయన తెలిపారు.

అంతకు ముందు అమెరికన్ సాంస్కృతిక కేంద్రం డైరెక్టర్ శ్రీ డొనాల్డ్ మేకెన్ స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి గెలుపొందిన ముగ్గురికి శ్రీ లూథర్ ట్రాన్సిస్టర్ రేడియో సెట్లు అందజేశారు. బహుమతులు పొందిన వారి పేర్లు: శ్రీమతి డి. హేమలత (నిజామాబాద్ జిల్లా) శ్రీమతి టి. విజయలక్ష్మి శ్రీ కె. వి. వి. సత్యనారాయణ (హైదరాబాద్.)

ప్రధాని శ్రీ శాస్త్రి అధికార నివాస భవనం

న్యూఢిల్లీ, జూన్ 11 —న్యూఢిల్లీలోని "నెంబర్ 10, జనపథ్" ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధికార నివాస భవనం కాగలదని తెలుస్తున్నది.

ఈ బంగళా ప్రస్తుతం శ్రీ శాస్త్రి నివసిస్తున్న భవనానికి ఆనుకునే వున్నది.

శ్రీ శాస్త్రి తాను ఇప్పుడున్న గృహాన్ని కూడా తన ఉపయోగానికి వుంచుకుంటారు. "నెంబరు 10, జనపథ్" బంగాళాలో ఇప్పుడు న్యూజిలాండ్ హై కమిషనర్ వున్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ బంగళాను ఖాళీ చేయడానికి ఆయన అంగీకరించారని తెలియవచ్చింది.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా వున్నప్పుడు నివసించిన భవనాన్ని జాతీయ స్మారక చిహ్నంగా రూపొందిస్తారో లేదో ఇంకా తెలియలేదు.

విదేశాంగ శాఖ కార్యాలయంలో ప్రధాని నెహ్రూ ఉపయోగించిన డ్రాయర్‌ను, కుర్చీని జాతీయ స్మారక చిహ్నాలుగా భద్రపరుస్తారని తెలియవచ్చింది.

కేంద్ర మంత్రులతో షేక్ అబ్దుల్లా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 10 — షేక్ అబ్దుల్లా నిన్న ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌ను, కొందరు కేంద్ర మంత్రులను కలుసుకొని వారితో చర్చలు జరిపారు.

నేడు షేక్ అబ్దుల్లా శ్రీనగర్ వెడుతున్నారు.

ఆయన తిరిగి ఈ నెల 20 వ తేదీన ఢిల్లీ వచ్చి అటు పిమ్మట ఆచార్య వినోబా భావేను కలుసుకొనే నిమిత్తం వార్తా వెళ్ళగలరని తెలుస్తున్నది.

నిన్న ఉదయం అబ్దుల్లా ఉపరాష్ట్రపతిని కలుసుకుని సుమారు గంటసేపు సంభాషణం జరిపారు.

తర్వాత ఆయన కేంద్ర హోంమంత్రి శ్రీ నందాను కలుసుకున్నారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్‌ను, విద్యా మంత్రి శ్రీ చాగ్లాను, ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిని కూడా ఆయన నిన్న కలుసుకొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధిని కూడా ఆయన చూసివచ్చారు.

నెహ్రూపేర రెండు గౌరవ వేతనాలు

ఏర్పాటు చేయాలని రోటరీ సంస్థకు సూచన

ఎర్నాకుళం, జూన్ 11—నెహ్రూ పేరుతో రెండు గౌరవ వేతనాలను ఏర్పాటు చేయాలని కొచ్చిన్ రోటరీ క్లబ్ ఇండియన్ రోటరీ అసోసియేషన్ కోరుతూ మొన్న ఒక తీర్మానం చేసింది.

భారతీయ విద్యార్థి విదేశాలలో విద్య నభ్యసించడానికి, ఇండియాలో విద్యార్థులు విదేశీ విద్యార్థికి అవకాశం కల్పించడానికి ఈ గౌరవ వేతనాలను ఉపయోగించాలని వారు సిఫారసు చేశారు.

మఫిలిండో రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

వచ్చేవారంలో టోక్యోలో ప్రారంభంకావడం తథ్యమని మలేసియా అధికారుల ప్రకటన

కౌలాలంపూర్, జూన్ 11—

మలేసియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ శిఖరాగ్ర సంభాషణలు వచ్చేవారం ప్రారంభం కావడం తథ్యమని మలేసియన్ విదేశాంగ శాఖోద్యోగులు నిన్న ఇక్కడ వెల్లడించారు.

శిఖరాగ్ర చర్చలలో పాల్గొనే మలేసియన్ ఉద్యోగుల బృందం జూన్ 12వ తేదీన టోక్యో బయలుదేరుతుందని వారు చెప్పారు.

మలేసియా ఉపప్రధాని టుంక్ అబ్దుల్ రజాక్ జూన్ 14 వ తేదీన టోక్యో వెళతారని అంచనా కొంటున్నారు.

మలేసియా ప్రధాని టుంక్ అబ్దుల్ రహ్మాన్ ఇంకనే తేదీ ఇంకా నిర్ణయించలేదు.

శాంతి భాషణలకు ఇప్పటివరకు అవరోధంగానున్న బోర్నియోనుంచి ఇండోనేసియా సేనలు ఉపసంహరణ సమస్య త్వరలో పరిష్కారం కావచ్చునని అనుకొంటున్నారు.

ఈ సమస్యపరిష్కారం కాని పక్షంలో శిఖరాగ్ర చర్చలకాల నిర్ణయం లేకుండా వాయిదావేసే అవకాశం ఇప్పటికీ వున్నది.

శిఖరాగ్ర సభ జరుగుతుంటే చాలా అభివృద్ధి జరిగినదని, 1 చిక్కులు మాత్రమే కలవని, నిజానికి అడ్డంకులుకూడా కావని టుంకు అబ్దుల్ రజాక్ పత్రికలవారితో చెప్పారు.

ఇండోనేసియా ప్రెసిడెంట్ సుకార్నో, ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మాక్సాలేతో తాను సంభాషణలు జరపగలనని అయితే తమ దూరాగంలో కాల్పులను, గడబిడలను, బూటీలను అరికట్ట చర్యలను సహించబోమని మలేసియా ప్రధాని స్పష్టం చేశారు.

అ తర్వాత టుంకు ఇంకా అన్నారు: "నేను తప్పక టోక్యో వెళ్ళి ప్రెసిడెంట్ సుకార్నో టోక్యోలో ఇంకా కనిపించడం అయోమయానికి అగోచరవరదడమే అవుతుంది."

నిర్బంధ సైనిక శిక్షణ

ప్రతిపక్షం వ్యతిరేకత

[illegible] పౌరులకు నిర్బంధంగా సైనిక శిక్షణ [illegible] ప్రభుత్వం [illegible] సమయంలో నిర్బంధ సైనిక శిక్షణ జరపాలని నిర్ణయించడం [illegible] కాగలదని పార్టీ ఒక ప్రకటనలో విమర్శించింది.

అగ్నేయ ఆసియాలో యుద్ధం ప్రజ్వరిల్లాలన్న సామ్రాజ్యవాదులు కుట్రకు ఇది తోడ్పడగలదని వారు అన్నారు.

నెల్సన్‌మాండెలాపై విచారణ ముగింపు

నేరం రుజువైనట్టు న్యాయమూర్తి తీర్పు

ప్రెటోరియా, జూన్ 11—అఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ నాయకుడు నెల్సన్ మాండెలా "నేషనల్ హైకమాండ్"కు చెందిన మరి అయిదుగురు సభ్యులు విద్రోహ చర్యలు జరిపినట్టు న్యాయస్థానం నేడు నిర్ణయించింది.

దక్షిణాఫ్రికాపై దాడి చేయాలన్న లక్ష్యంలోను, గెరిల్లా యుద్ధం చేయాలన్న సంకల్పంలోను ఈ "హైకమాండ్"ను స్థాపించారని ప్రాసిక్యూటర్ వారు వాదించారు.

ప్రధాన న్యాయమూర్తి వారిపై శిక్షను రేపు ప్రకటిస్తారు. వారి విచారణ గత అక్టోబర్ నుంచి జరుగుతున్నది.

ఘర్షణం

శాసనమండలికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా నిర్ణయం

హైదరాబాద్, జూన్ 11—ఆంధ్ర రాష్ట్ర విధాన మండలి శాసనసభకు జరగనున్న ఎన్నికలలోను అభ్యర్థిగా శ్రీ వట్టం మోహనయ్యను పోటీ చేయగలరని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ సమితి నేడిక్కడ అధికార రీతి ప్రకటించింది.

ఆయన సమ్మతం కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడు.

"శ్రీ నెహ్రూకు వారసుడు"

శ్రీ శాస్త్రికి ముస్లిం లీగ్ అధ్యక్షుని అభినందనలు

మద్రాసు, జూన్ 11 — "ప్రధాని నెహ్రూకు శ్రీ శాస్త్రి తగిన వారసుడు" అని పేర్కొంటూ భారత ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఒక అభినందన సందేశం పంపారు.

శ్రీ శాస్త్రికి తగిన బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయన తన కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వహించాలని తాను ఆకాంక్షిస్తున్నానని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

చౌ ఎన్ - లై అభివందనలు

ప్రధాని పదవిని స్వీకరించిన సందర్భంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని అభినందిస్తూ చైనా ప్రధాని చౌ ఎన్ లై ఒక సందేశం పంపారు.

ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడగలవన్న ఆశాభావాన్ని చౌ ఎన్-లై వెలిబుచ్చారు.

శ్రీ శాస్త్రి నాయకత్వాన ఏర్పడిన కొత్త మంత్రివర్గం దేశీయ, విదేశీయ పెట్టుబడిదారుల ప్రతినిధి అని సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నారాయణ్ నిన్న విమర్శించారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుని హర్షం

శ్రీనగర్, జూన్ 11—ప్రధాని పదవిని స్వీకరించిన సందర్భంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని అభినందిస్తూ ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ ఒక సందేశం పంపారు.

శ్రీ శాస్త్రి నాయకత్వం క్రింద కాశ్మీర్ సమస్యతో సహా ఇండో-పాకిస్తాన్ వివాదాలన్నీ పరిష్కారం కాగలవన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

కొత్త ప్రధానిగా పదవీ స్వీకారం చేసిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని అభినందిస్తూ షుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. సరీమ్ ఒక టెలిగ్రాం పంపారు. శ్రీ శాస్త్రికి పుదుచ్చేరి ప్రభుత్వం ప్రజలు పూర్తి సహకారం అందించేయ గలరని కూడా ఆయన తెలియజేశారు.

[illegible] అధ్యక్షుడు [illegible] పంపారు. [illegible] అభిప్రాయాలను [illegible] ఆశాభావాన్ని [illegible] తెలియజేయగలరని అమెరికా [illegible] నిన్న చెప్పారు.

ఈ [illegible] చేతులదుర్యతగాదాలు రాకుండా నివారించే [illegible] కొన్ని చర్యలు తీసికొనడానికి అమెరికా సిద్ధంగా వున్నదని శ్రీ బాల్ ఆయా ప్రభుత్వాలకు తెలియజేస్తారని [illegible] ప్రతినిధి చెప్పారు.

ప్రస్తుతం సైప్రస్ వెళ్ళే ఉద్దేశం లేదు లేదనికూడా ఆ ప్రతినిధి వివరించారు.

[illegible] అమెరికా

[illegible]

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

గత కొద్ది మాసాలలో తాము గణనీయమైన అభివృద్ధి సాధించామని జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 11—

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించడంలో గత కొద్ది మాసాలలో అమెరికా గణనీయమైన అభివృద్ధి సాధించినదని, వాణిజ్య రంగంలో అణుశక్తిని పొదుపుగా వినియోగించుకొనే కాలం సమీపించినదని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

హోవర్ క్రాస్ యూనివర్శిటీలో ప్రసంగిస్తూ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోగలమని పరిశోధనవల్ల స్పష్టమైనదని, దీనివల్ల ప్రపంచమంతా ప్రయోజనం పొందాలని అమెరికా వాంఛిస్తున్నదని ఆయన అన్నారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడంపై జెనీవాలో జరగనున్న తృతీయ అంతర్జాతీయ మహా సభకు పెద్దపీట వేయవలసిందిగా తాము కోరామని ఆయన చెప్పారు.

దారిద్ర్యం, రోగాలు నిర్మూలనకు సహజ సంపద తగ్గిపోకుండాను, వనరులను సేకరించాలని ప్రపంచ శాస్త్రజ్ఞులకు ప్రెసిడెంట్ జాన్సన్ విజ్ఞప్తి చేశారు.

సాయుధ సంఘర్షణలు, యుద్ధం గతించిన చిహ్నాలుగా వాటినప్పటికీ దారిద్ర్యం, రోగాలు ఇంకా మన మధ్య కలవని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరమైన 1965 మానవుని జీవన ప్రమాణాన్ని పెంపొందించడానికి అమెరికా శాస్త్రీయ కృషి చేయగలదని ఆయన అన్నారు.

ఆ ఏడాదిని శాస్త్రీయ సంవత్సరంగా పరిగణించి, ప్రకృతికి వ్యతిరేకంగా మానవుడు పోరాటం సాగించేటట్టు కృషిచేయాలని ఆయన అన్నారు. ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయాలను అధిగమించి అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడేటట్టు కృషిచేయడం అవసరమని ఆయన అన్నారు.

అమెరికాకు సంబంధించినంత వరకు మానవుని జీవన పరిస్థితులను మెరుగుపరచే సమస్యలు కొత్త మార్గాలను కనుగొనడానికి ఇతర దేశాలతో కలసిమెలసి కృషిచేయగలదని ప్రెసిడెంట్ జాన్సన్ ఉద్ఘాటించారు.

శ్రీ శాస్త్రి మంత్రివర్గంలో శ్రీ మురార్జీ దేశాయి లేకపోవడం గమనించదగిన విషయమని ఆ వ్యాఖ్యలలోను పేర్కొనబడింది.

పాకిస్తాన్ ప్రభుత్వానికి అనుకూలంగా వుండే "మార్నింగ్ న్యూస్" పత్రిక ఇండియా కొత్త మంత్రి వర్గాన్ని గురించి పేర్కొంటూ, శ్రీ శాస్త్రి ముందుముందు తన స్థానాన్ని పటిష్టం చేసుకొనడంలోను, ఇతర విషయాలలోను చాలా చిక్కు పరిస్థితులను ఎదుర్కొనవలసి రావచ్చునని తెలిపింది.

అయితే వీటిని ఎదుర్కొన గల వ్యక్తి కాంగ్రెస్‌లో ఆయ నొక్కడేనని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

వాలెంటినాకు కుమార్తె జననం

మాస్కో, జూన్ 11—సోవియట్ అంతరిక్ష యాత్రికురాలు శ్రీమతి వాలెంటీనా తెరిష్కోవాకు గత సోమవారంనాడు కుమార్తె గాయి, ఆరోగ్యవంతుడు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆ పాప మామూలు బరువు వున్నదని వాలెంటీనా ప్రసవించిన ఆస్పత్రి డైరెక్టర్ తెలియజేశారు.

వాలెంటీనా, అంతరిక్ష యాత్రికుడు నికోలాయేవ్‌లు గత నవంబర్ 8 వ తేదీన వివాహం చేసుకొన్నారు.

తల్లీ, బిడ్డలను నిన్న రాత్రి సోవియట్ టెలివిజన్‌లో చూసించారు. వారిరువురూ ఆరోగ్యంగా వున్నారు.

సంగారెడ్డి జైలులో ప్రార్థనలు

హైదరాబాద్, జూన్ 11—పండిత జవహర్‌లాల్ నెహ్రూ అస్థికల నిమజ్జనం రోజున సంగారెడ్డిలోని జిల్లా జైలులో ప్రార్థనలు జరిపినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆ పాప మామూలు బరువు వున్నదని జన్మించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు. వైదీలు, జైలు సిబ్బంది, బాలలు పాల్గొన్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

హైదరాబాద్, జూన్ 11—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడిక్కడ నుంచి బయలుదేరి కారులో విజయవాడ వెళ్ళారు. ఆయన 16 వ తేదీ వరకు పుంటపాలలో వుంటారు. 16 వ తేదీ రాత్రికి హైదరాబాద్ తిరిగి వస్తారు.

నెహ్రూ లక్ష్యించిన సమాజ స్థాపనకు కృషి

లక్నో సోషలిస్టు సదస్సు ప్రతిజ్ఞ

లక్నో, జూన్ 11—

"నెహ్రూ ఉన్నతాదర్శాలను, ఆయన దృష్టిపథంలో వుండే సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యాన్ని సాధించగలమని అఖిల భారత సోషలిస్టు కార్యకర్తల సదస్సు నిన్న ప్రతిజ్ఞ గైకొన్నది.

నిన్న సదస్సులో ఆమోదించిన తీర్మానంలో ఈ క్రింది విధంగా పేర్కొనడం జరిగింది:

అఖిలభారత సోషలిస్టు కార్యకర్తల సదస్సు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు, ఆయన అక్షయ సందేశానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. దేశం రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన పిదప ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్య సమస్యాపరిష్కారానికి కృషి సల్పారు. అసంపూర్తిగా మిగిలిపోయివున్న పవిత్ర కర్తవ్యం పూర్తి చేయడానికి అహర్నిశలు కృషి చేయాలి.

సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధితో సుసంపన్నమైన ఆధునిక వ్యవస్థ ప్రాతిపదికపై సోషలిస్టు సమాజ స్థాపనకు కృషి చేయడానికి సోషలిస్టు కార్యకర్తలు కట్టుబడి వున్నారు.

1962 జెనీవా మహాసభకు బ్రిటన్ రష్యాలు సహాధ్యక్షులు. లావోస్‌లోని మూడు వర్గాల మధ్య త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం జరగాలన్న తన ప్రతిపాదనను గురించి ప్రిన్స్ సుపానువాంగ్ వారితో చర్చించగలరని అనుకొంటున్నారు.

నెహ్రూ పేర రెండు గౌరవ వేతనాలు

[illegible]

"శ్రీ నెహ్రూకు వారసుడు"

[illegible]

సమితి దేశాలకు మకారియోస్

[illegible]

సమితి దళం నుంచి ఇద్దరు బ్రిటిష్ ఉద్యోగుల ఉపసంహరణ

బ్యాంకాక్, జూన్ 11—అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి జార్జి బాల్ ఆకస్మికంగా నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు. గ్రీస్, టర్కీల మధ్య సంబంధాలు సాగిస్తున్నది.

జార్జి బాల్ ఆకస్మికంగా ఏథెన్స్ రాక

ఏథెన్స్, జూన్ 11—అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి జార్జి బాల్ ఆకస్మికంగా నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు. గ్రీస్, టర్కీల మధ్య సంబంధాలు సాగిస్తున్నది.

శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యం మృతి

ఆకాశవాణి కేంద్రం ఉద్యోగి

హైదరాబాద్, జూన్ 11—న్యూఢిల్లీలోని ఆకాశవాణి కేంద్రంలో అసిస్టెంట్ న్యూస్ ఎడిటర్ శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యం నిన్న సాయంత్రం ఇక్కడ పరిమపించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వయస్సు 45 ఏండ్లు. అనారోగ్యం మూలంగా ఆయన నాలుగు నెలల క్రితం సెలవుపెట్టి హైదరాబాద్ వచ్చారు.

ఆయన ఆరోగ్యస్థితి [illegible] వుండగా గత శనివారం రాత్రి [illegible] ఇక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. నిన్న సాయంత్రం ఆయన పరిమపించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం 1943 లో సమాచార శాఖలో చేరారు. పద్దెనిమిది తెలుగులో న్యూస్ రీడర్‌గా వున్నారు. ఇక్కడ ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో కార్యాలయం నిర్వహణకై వచ్చి [illegible] పాటు వున్నారు.

ఆయనకు భార్య, ఒక కుమార్తె.

రేడియో

శనివారం, జూన్ 13
శక 1886 జ్యేష్ఠ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం: 6-40 వార్తలు; 6-45 దేవీస్తుతి; 6-55 సూక్తి సుధ; 7-00 తె. వా; 7-15 ప్రసార విశేషాలు; 7-20 సంగీతరుణ, 7-30 వాద్య బృందం; 8-00 ఆం. వా; 8-15 ప్రాంతీయ; 8-30 ఎస్. వి. పార్థసారథి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైదా. రిలే; 1-00 దిన్రుచా; 1-30 వార్తలు-వ్యాఖ్యలు; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 బొమ్మరిల్లు; 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 హైదా. రిలే; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 అంతర్జాతీయ సమీక్షనము: జి. లచ్చాల ప్రకటన; 7-45 హైదా. రిలే; 8-00 కల్పలత-స్త్రీలకోసమాటలు; 8-30 ఢిల్లీ రిలే; 8-45 లలితసంగీతం; 8-55 ప్రస్తుత రాశిలు; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 ఎర్రపాటు; 9-30 ఢిల్లీ రిలే; 11-00 ఆం. వా; 11-05 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం: కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా; 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం; 7-30 తెప్పంగుడి శ్రీనివాసయ్యర్; 7-45 ముజహిద్-అల్-అన్వారీ గేయాలు; 8-00 ఆం. వా; 8-15 వి. వలె; 8-30 వి. వలె; 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 బి. జివనేశ్వరి; 1-30 వాద్యచిత్రం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హైదా. వి. వలె; 2-10 ఉ. వా; 2-30 సమాప్తి.

6-00 స్థానికప్రకటనలు; 6-05 ప్రాం.వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 సదనస్ (ఉర్దూ); 7-00 తె. వా; 7-15 హిందీప్రసంగం; 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ); 7-30 చిత్రసీమ; 7-45 సైన్ వాచ్‌మాన్ (నాటిక); 8-00 ఉర్దూప్రసంగం; 8-10 హైదా. వి. వలె; 8-40 పాఠాసంగీతం; 8-45 తంబూరాసుస్వరాలు; 8-50 విరామసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 ఢిల్లీ రిలే; 11-00 ఆం. వా, 11-05 వాతావరణసూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

రేడియో

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదా.ఎ.వలె; 7-45 సమాప్తి.

41.02 మీ (6120 కిలోసై)

8-00 హైదా. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైదా. ఎ. వలె; 2-00 వాతావరణ సూచన, జె. విజయలక్ష్మి; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హైదా. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైదా. ఎ. వలె; 8-00 డి. విజయలక్ష్మి; 8-30 హైదా. ఎ. వలె; 9-15 ఆంగ్లమున; 9-25 విరామసంగీతం; 9-30 హైదా. ఎ. వలె; 11-05 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం. వా; 6-45 సంగీతం; 7-00 తె. వా; 7-15 సుప్రభాతం; 7-30 మ. ఎ. వలె; 8-00 ఆం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 1-00 మ. ఎ. వలె; 1-30 ఆం. వా; 1-40 గీత సుధలు; 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా; 6-05 మ. ఎ. వలె; 6-20 వాతావరణసూచన, స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ తమిళం; 6-35 దేశపు; 7-00 తె. వా; 7-15 సంగీతమాలా; 7-30 తమిళ నాటిక; 8-30 వి. రామచంద్రన్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 ఆంగ్లప్రసంగం; 9-40 విరామసంగీతము; 9-45 వాద్యాత్మసంగీతం; 11-00 ఆం. వా; 11-05 సమాప్తి - జన గణ మన.

అయ్యవారి రుద్రపరం

కృష్ణాజిల్లా పైలూరు తాలూకా అయ్యవారి రుద్రపరం పంచాయతీకి ఈ క్రింది సభ్యులు ఎన్నుకోబడినారు.

శ్రీయుతులు గుడిపాటి సీతారామయ్య (అధ్యక్షులు)నుండే సుబ్బారెడ్డి (ఉపాధ్యక్షులు), కరేటి రాయుడు, శ్రీమతి నారగాని కొమ్మారి బాయమ్మ, శ్రీ ముప్పలూరి సుబ్బారావు, శ్రీ పాపుపాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ పోలుబోయిన రెడ్డి తాళ్ళయ్య.



అవయవాలు అతికించటంలో వచ్చే సమస్యలు; వాటి పరిష్కార మార్గాలు

చెడిపోయిన అవయవాలను అటుపక్క మరో శరీరంలోని అవయవాలను తెచ్చి అతుకు పెట్టడానికి సంబంధించిన సమస్యలను గురించి శాస్త్రీయ పరిశోధన చేయవలసిన నేడు అత్యంత ప్రాముఖ్యత వహిస్తోంది. ఆ సమస్య ఏమిటి? వాటిని పరిష్కరించడంలో ఎదురయే చిక్కులేమిటి?

అవయవాలను అతుకుపెట్టే శస్త్రచికిత్సలను ఎక్కువ నేడు అవసరమైనా, అందులో మూత్రాలకు సంబంధించిన చిక్కులేమీలేవు. ఇలా స్పష్టంగా చెప్పాలంటే యోగ్యత కలిగిన ఏ శస్త్ర వైద్యుడైనా సరే, చెడిపోయిన శరీరంనుండి రిసిప్రత్యేకంగా సిద్ధం చేయబడిన అవయవాన్ని ప్రతికూలమైన మరో శరీరానికి తగిలించి "పట్ట" గంటసేపు కాళ్ళకు లను కలపడం, నరాలనుకలపడం, కండరాలను ఇమడకలను కలపడంలాంటి సన్నని రీతులలో కుట్టే ఆపరేషనులు అతకు ఎక్కువ చేయవలసివస్తుంది. అంటే మొదటిమొదట ఆ అవయవాన్ని అటుపక్కకు పని విజయవంతం అయినట్లే కనిపిస్తుంది. ఉదాహరణకు ఒక చెయ్యిని అతుకుపెట్టాడనుకోండి. మణికట్టు దగ్గ అటూ ఇటూ తంగడంలాంటి పని చేస్తుంది. కాని ఆ విజయం విజయమైన విజయం కాదు. అతుకుపెట్టి కుట్టబడిన ఆ అవయవం రెండు మూడు వారాల తరువాత చచ్చిపోతుంది. ఈ ఆపరేషను విజయవంతం కావడానికి ప్రధానమైన అటుంకం శరీర ధాతువుల స్వాదాన విరుద్ధత. ఎంత సేర్చరిచిన శస్త్ర వైద్యులుగాడా దానిని మేమే చేయలేరు.

ధాతువుల స్వభావ విరుద్ధతే ప్రధానమైన ఆటంకం

వాలా శరీరాలు, ప్రత్యేంచి ఉన్నతాభివృద్ధిని చెందిన శరీరాలు, పరాయి జీవనిర్మాణాన్నుంచి ఆత్మరక్షణ చేసుకునే యంత్రాంగాన్ని అభివృద్ధి చేసుకుపుంటాయి. అది వాలా క్లిష్టమైన యంత్రాంగం. ప్రతి శరీరానికి దాని స్వంత హానికర్యక్రియలుంటాయి. అవి నిర్మాణంలో ఇతర శరీరాలలోని వాటితో భేదిస్తాయి. పరాయి మాంసకృత్తులు యీ శరీరంలోకి ప్రవేశించగానే ఆ శరీరంలోని దాతువులు రక్తమూ వాటిని ప్రేమగా ఎదుర్కొనే ద్రవాలను ఉత్పత్తి చేస్తాయి. ఆ ద్రవాలు వాలా చురుకుగా పనిచేస్తాయి. మరోలాగచెప్పాలంటే దాన్ని బాహ్యంగా కలిసిపోయేటట్లు చేయడం అసాధ్యమయ్యేది. కాని అదే సమయంలో జంతువులపైన చేయబడిన ప్రయోగాలు ఆశాజనకమైన ఫలితాల నివ్వాయి. ఈ ప్రధాన సమస్య అధ్యయన దశలోనే పరిష్కరింపబడుతుందనే ఆశ కనిపిస్తోంది.

ధాతువుల పొసగమి అనే అవరోధాన్ని తొలగించడం

ధాతువుల పొసగమి అనే అవరోధాన్ని తొలగించడానికి అటుకుపెట్టబడే చర్మాన్ని తయారు చేసుకుని వుండడమనేది ఒక మార్గం మాత్రమే. మరో మార్గం, పరాయి ధాతువుల పట్ల ఆ శరీరంలో వుండే వ్యతిరేక దర్యంను అణచివేసే ఇతర ప్రయత్నాలను చేయడం. ఈ ఆశయంతోనే కొన్ని లేదారేటరీలు వివిధ రకాల రసాయనిక మందులను, ఎక్స్‌రే చికిత్సలాంటి భౌతిక చికిత్సలను ఉపయోగిస్తున్నాయి.

శరీరమే క్రమంగా ఆ "పరాయి" ధాతువుకు అలవాటు పడేటట్లు చేయడానికి కూడా పరిశోధనలు జరుగుతున్నాయి. చెస్టర్లిగా పేకిటూ శాస్త్రజ్ఞులు మిలాన్‌హెచ్ అ ప్రయోగాలను జరుపుతున్నారు. ఒక జంతువు పింద దశలో వుండగానే దానిలోకి మరో జంతువు యొక్క ధాతువును ప్రవేశపెట్టాడు. కొంత కాలానికి ఆ పిండం జంతువు అయిన తర్వాత దానికి ఆ రెండో జంతువు యొక్క అవయవం తెచ్చి అతుకు పెడితే చక్కగా అతుక్కుంది. ఆ వస్తుతనే ఉపయోగించి. సోవియట్ వైద్యశాస్త్ర పరిజ్ఞానపెంచినట్రామటాలజీ అండ్‌ఆర్థో పెడిక్స్ సంస్థలో పనిచేసే ప్రొఫెసర్ ఎ. జి. లాపచిన్‌స్కీ ఒక కుక్క యొక్క వెనుక కాళ్ళను తీసి మరో కుక్కకు విజయవంతంగా అతికాడు.

ఈ ధాతువుల పొసగమి అనే అవరోధాన్ని జయించడమనేది ఆధునిక జీవశాస్త్ర ప్రధాన సమస్యల పరిష్కారంలో ముడిపడి వుంది. జీవశాస్త్ర నిపుణులు దానిపై పరిశోధనలు చేస్తున్నారు.

ఒక సూతనదశ ఆరంభం కాబోతుంది

ఆ అవరోధాన్ని తొలగించడంలోవిజయం సాధిస్తే మానవ శరీరాలకు కూడా అవయవాలను అతుకుపెట్టవచ్చు. ఆ దశకు మనమిప్పుడు చాలా దగ్గరలోవున్నాం. ఒకవేళ మూత్ర పిండాలను తీసి మరొక మనిషికి అతికించడంలో ఆ విజయం సాధించబడింది. ఇది జరిగి ఒక సంవత్సరంపైగా అయినా ఆ మూత్ర పిండాలు దాగానే పనిచేస్తున్నాయి.

చెడిపోయిన గుండెకాయను బయట నుంచి గుండెకాయను తెచ్చి అతుకుపెట్టడ పనేది ఇప్పుడప్పుడే జరగకపోయినా సిద్ధాంతరీత్యా అది చాలా ఆసక్తికరమైన విషయం. దానిలో కొన్ని ఆశాజనకమైన ప్రయోగాలు జరిగాయి కూడా. ఉదాహరణకు సోవియట్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఎస్. వి. సివిట్సిన్ వట్లని రక్తంగల జంతువులపైన కిప్పలను, తాబేళ్ళను ఆ పని విజయవంతంగా చేశాడు.

ఆసక్తిదాయకమైన ప్రయోగాలు

ఉపసు నెత్తురుగల జంతువులలోకూడా ఆ పని చేయడానికి శస్త్రవైద్యులు కొంతవరకు తయారవుతున్నారు. ఒక శరీరంలోని గుండెకాయను పనిచేయకుండా నిలిపివేసి, చాలా కాలం వరకూ దాని లోని "ప్రాణం" పోకుండా వుండేలాగ చేయగల్గిన ఆధునిక వైద్యపరికరాలు మనకున్నాయి. శరీరంలో నుంచి తలకు వెళ్ళే రక్తప్రసారాన్ని ఆపివేసి కృత్రిమ రక్తప్రసార వాహనాల ద్వారా తలకు మరే రక్తాన్ని సప్లయిచేసి శస్త్రచికిత్సలను ఇటీవలే చేస్తున్నారు. ఒక కుక్క గుండెకాయను దాని శరీరంనుంచి వేయకుండా కొంతసేపైన తరువాత తిరిగి ఆ గుండెకాయను కుక్క శరీరానికి తగిలించడం సాధ్యపడుతుంది. ఇలాంటి ప్రయోగాల ద్వారానే శస్త్రవైద్యులు భవిష్యత్తులో జరిగే శస్త్ర చికిత్సలను - కాబోలు జవహర్‌లాల్ నెహ్రూ చాలా కృషి చేశారు. ఈ సిస విధానాలను తయారుచేస్తున్నారు.

పైనచెప్పిన రాయి పొసగమికీ, శస్త్ర చికిత్సకు సంబంధించిన చిక్కులతోపాటు కేవలం శరీర శాస్త్రానికి సంబంధించిన సమస్యలుకూడా చాలా వున్నాయి. గుండెకాయను తీసి మరో శరీరానికి విజయవంతంగా తగిలించడంతోటే సరిపోదు, అది ఆ శరీరపు "జీవన క్రమంలో కలిసిపోయేటట్లు" చేయడం. అది దాని కర్తవ్యాల నన్నిటినీ పూర్తిగా నిర్వహించేటట్లు చేయడం ముఖ్యం.

ఎన్ని చిక్కులున్నా అధ్యయన దానిలోనే, అవయవాలను అతుకుపెట్టే సమస్యలను జీవ శాస్త్రము, వైద్యశాస్త్రము పరిష్కరిస్తాయి.

భారతదేశానికి అంకితమైన జీవితం

నెహ్రూపై "ఇజ్వెస్తియా" పత్రిక వ్యాసం

జవహర్‌లాల్ నెహ్రూ మరణించారు. భారతదేశానికీ, భారత ప్రజల సేవకు అంకితమైన ఒక జీవితం అంతమైంది.

అది ఒక రెండస్థుల ఇల్లు. వీధివైపు వట్టి గోడ. కిటికీలు కోణవైపునకు వుండేవి. అలహాబాదులో జనసమ్మర్దమైన ఒక వీధిని. కలకత్తా నుంచి అమృతసర్‌కుబోయే రహదారికి-పద్య ఒక చిన్న సందులో వుందాఇల్లు. ఆ ఇంట్లోనే 1889 వ సంవత్సరం నవంబరు 14 వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ జన్మించారు. ఆయన తండ్రి ఒక ప్రముఖ న్యాయవాది, రాజకీయవేత్త. నెహ్రూ తన దాత్యాన్ని మొదట ఆ ఇంట్లోనే. (అది ఒక ఆహ్లాద వర్తకుని ఇంటిలో అద్దెకు తీసుకున్న భాగం) ఆ తరువాత అలహాబాద్ పరిసరాలలో తన తండ్రి నిర్మించిన ఇంట్లోను గడిపారు.

14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకూ ఆయన అలహాబాద్‌లోనే పెరిగారు. జీవితంలో తొలిపాఠాలను ఆయన అక్కడనే నేర్చుకున్నారు. అన్ని హక్కులూ ఆపహరింపబడిన ప్రజలను, బ్రిటిష్ అధికారుల అహంకార పూరిత ప్రవర్తనను ఆయన చూశారు. అవన్నీ చూస్తే అనిపించేది స్వాతంత్ర్యం కోసం పోరాడే ఒక యోధుడవ అనే కోరిక ఆ బాలునిలో జనించింది. ఆ తరువాత ఉన్నత విద్యనభ్యసించడానికి నెహ్రూ బ్రిటనుకు వెళ్ళారు.

యవ్వనవంతుడై వున్నప్పుడు, పెద్దవారైన తరువాతకూడా నెహ్రూ హృదయంలో అలహాబాద్ అలాగే నిలిచివుంది. పాత్రమొదటుకు ఆయన అలహాబాద్ నియోజకవర్గంలోనే నిలబడేవారు. తన్నుగెలిపిన ఎన్నిక అనేవారు.

1912 లో బ్రిటనునుంచితిరిగివచ్చినతరువాత నెహ్రూ భారత జాతీయకాంగ్రెస్‌లో చేరి దాని కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనసాగారు. త్వరలోనే దాని నాయకులలో ఒక రయ్యారు బ్రిటిష్ పాలనవారుకు నెహ్రూను చాలాసార్లు జైలులోపెట్టారు.

1929 లో నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. మహాత్మాగాంధీతోపాటు ఆయన భారతప్రజలను స్వాతంత్ర్య పోరాటానికి తయారుచేస్తున్నారు.

రెండో ప్రపంచయుద్ధం వలన విధానపు పునాదులను కదలించివేసింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదం, భారతదేశంలో తన పాలన పరిపాలనను ఇంకెంత మాత్రం కొనసాగించలేకపోయింది. 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్ర భారతదేశపు మొదటి ప్రధానిగా నెహ్రూ ఢిల్లీ ఎర్రకోటపై జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

భారత ప్రభుత్వాధినేతగా నెహ్రూ తన హక్కుదేశంలో గొప్ప గౌరవాన్ని సంపాదించారు. అలాగే ప్రపంచమంతటా కూడా పలు విధానాలకి వ్యతిరేకంగానూ, శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికపై ప్రపంచ రాజ్యాలమధ్య శాంతియుత సహజీవనం కోసమూ,పోరాడేయోధుడుగా గుర్తింపబడ్డారు. భారతదేశం ఏ మిలిటరీ కూటమిలోను చేరకుండా తటస్థంగా వుండాలనే విధానాన్ని గట్టిగా బలపర్చినవారుగాను పేరు పొందారు.

సోవియట్‌యూనియన్ భారతదేశాలమధ్య సోదర సహకారాన్ని నెలకొల్పడానికి, దాన్ని విజయవంతంగా అభివృద్ధిచేయటానికి, జవహర్‌లాల్ నెహ్రూ చాలా కృషి చేశారు. ఈ సహకార ఫలితంగా వెలసిన ఫిలాడు ఉక్కు కర్మాగారాన్ని, సూరత్‌ఖుడ్ వ్యవసాయ క్షేత్రాన్ని "నూతన దేవాలయాలు" అని ఆయన పేరుపెట్టారు. నెహ్రూ ప్రభుత్వం తన విదేశాంగ విధానంలో సోవియట్ యూనియన్ తీసుకున్న శాంతియుత దర్శనాన్నిటినీ బలపర్చింది. నెహ్రూ కాలంలో 1927 లో సోవియట్ యూనియన్‌ను సందర్శించినప్పుడే నాదాశేళ్ళు ఉత్సాహపూరితంగా స్థాపించేవారనని చెప్పుకున్నారు. ఆ తరువాత స్వతంత్ర భారత ప్రభుత్వాధినేతగా రెండుసార్లు-1955లో ఒకసారి, 1961 లో ఒకసారి. ఆయన సోవియట్ యూనియన్‌ను సందర్శించారు. కడపటి వరకూ ఆయన సోవియట్ యూనియన్‌కు మిత్రుడుగానే వున్నారు.

ఆయన మరణానికి భారత ప్రజలతోపాటు సోవియట్ ప్రజలు కూడ దుఃఖిలో పాలుపంచుకుంటారు.

తీరని నష్టం

ప్రఖ్యాత భారత రాజకీయ వేత్త, సోవియట్ యూనియన్‌కు గొప్ప మిత్రుడు అయిన భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరణం సోవియట్ ప్రజలందరికీ తీరని నష్టం, భారతదేశ చరిత్రలో ఒక యుగమంతా, అంటే, పలనవిధానానికి వ్యతిరేకంగా, జాతీయ స్వాతంత్ర్యంకోసం, దేశ పునర్నిర్మాణ కోసం ఉత్తమ ప్రజాజీవితంకోసం జరిగిన పోరాటమంతా మహత్తరమైన నెహ్రూ పేరుతోను, వివేకంతోను ముడిపడివుంది: సహృదయంతో భారత దేశాన్ని సందర్శించిన వారెవరైనా సరే భారత ప్రజాజీవితంలో వచ్చిన గొప్ప మార్పులను, అభివృద్ధిని సాధించాలనే కోరికను చూడగలరు.

గత పదేళ్ళలోను భారత దేశాన్ని నేను అనేక సందర్భాలలో సందర్శించాను. మన రెండు దేశాల ప్రజలమధ్య నున్న మైత్రి ప్రజాసీకంలో ఇంకా ఎక్కువగా విస్తృత

అనటోలి సఫ్రోనోవ్

సోవియట్ ఆసియా - ఆఫ్రికా సంప్రదాయకమిటీ ఉపాధ్యక్షులు

పరుచుకున్నట్లు తెలుసుకున్నాను. ఆ మైత్రి భారత, సోవియట్ ప్రభుత్వాల మధ్యనున్న పరస్పర అవగాహనమీద, విశ్వాసం మీద ఆధారపడి వుంది. ఆ పనత అంతా వ్యక్తిగతంగా జవహర్‌లాల్ నెహ్రూ కే దక్కుతుంది. భారత దేశానికి సోవియట్ యూనియన్ చేస్తున్న నిస్వార్థ సహాయాన్ని ఆయన గుర్తించారు.

ఆసియా - ఆఫ్రికా సంప్రదాయాన్ని బలపర్చడంలో నెహ్రూ ప్రముఖ పాత్రను నిర్వహించారు. 1955 లో ఢిల్లీలో జరిగిన ప్రథమ ఆసియా సంప్రదాయ మహోత్సవం వెళ్ళినప్పుడు నేనూ, నాతోపాటు ఆ మహోత్సవకు వచ్చిన ప్రతినిధులందరూ కూడా నెహ్రూను, శాంతికోసం, అంతర్జాతీయ మైత్రి కోసం పోరాడే ఒక గొప్ప యోధుడుగా గుర్తించాడు. ఆ మహోత్సవం వచ్చిన ఫలితాలు అనేకం. ఆ రాజకీయవేత్తను ఎన్ని విషయాలలో అభిప్రాయపడో అని చూసి ఆశ్చర్యపడనివారుండరు. ఆయన రాజనీతిజ్ఞుడు, తత్వశాస్త్రవేత్త, కవియత. 1944 అహమ్మద్ నగర్ జైలులో నుండగా ఆయన రచించిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే ప్రఖ్యాత గ్రంథం మా సోవియట్ ప్రజలందరికీ సుపరిచితమే.

శాంతిని గట్టిగా బలపర్చిన వాడూ, గొప్ప హృదయం గలవాడూ అయిన జవహర్‌లాల్ నెహ్రూ జీవితమంతా, రష్యనులో సహోద్యోగులైన ప్రజలకు ప్రియతమమైనది.ఆయన మరణానికి భారత ప్రజలతోపాటు మేమంతా గాఢ సంతాపాన్ని పొందుతూ, ఆ మహానీయుని సంస్మరణార్థమై శిరస్సులు వంచుతున్నాము. (సోవియట్ వార్తాసంస్థ.)

పోటీపార్టీవారి అసత్యాలు

అయ్యా!

డాంగే గ్రూపును నిరాకరిస్తూ బొంబాయి పట్టణాల నిర్వహణ అని రేపే 16-5-64 జనశక్తి ప్రచురించినవార్త నడి వివర్తిలోని తెలుగు కామ్రేడ్స్ అంతా ఆశ్చర్యపడ్డారు. అసలు విషయం చెప్పిమిటంటే, రేపే 2-5-64 రోజున జనశక్తి హాలులో జరిగిన వర్లీ జనరల్ బాడీ సమావేశమందు సిటీకౌన్సిల్ కార్యదర్శి శ్రీ ప్రభాకర్ వైద్య, ప్రాంతి కమిటీ సభ్యులలో సంప్రదించిన మీద ఉన్నదే చెప్పారు. కాని ప్రాంతి కమిటీకి తెలియకుండా జనరల్‌బాడీ చేర్పాటు చేసినట్లు ఆరోపించారు. ఇది పూర్తిగా అసత్యం. సమావేశం జరుగుతుందని తెలియగానే విద్యున్నపులు అంతకు ముందే సిటీకౌన్సిల్‌కే సస్పెండ్ చేయబడిన ఎస్. వై. కోల్హాట్కర్, శ్రీమతి అహల్యా రంగ్నేకర్, మీనన్ గారలలోగూడు పుతాజీజరిపి, వర్లీ ప్రాంతితో సంబంధము లేనివాళ్ళను వర్లీ సభ్యులే అని సమావేశానికి ముందుగా హాలులో ప్రవేశపెట్టారు. ప్రభాకర్ వైద్య సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడడం మొదలుపెట్టగానే విద్యున్నకులు అల్లరి మూకలలో నాదా గందరగోళంచేసి సమావేశం జరగకుండా చేశారు. అల్లరిచేయకపోతే మెజారిటీలో జాతీయసమితి తీర్మానం నెగ్గుతుందని వర్లీలో అసలు మొగుమెత్తకొని తెరుగుకుండా అవుతుందని వీరిభయం. పోతే అట్టి సమావేశములో పాల్గొన్న తెలుగు కామ్రేడ్స్‌లో అధికభాగం తమనే బలపరచినట్లుగా చెప్పుకున్నారు. అంత మెజార్టీయే ఉంటే, మొన్న శ్రీ సుందరయ్యగారు బొంబాయికి వచ్చినప్పుడు అధిక మెజార్టీగల వర్లీలో మీటింగు పెట్టకుండా, వాళ్ల అనుమాయంతో ముగ్గురు పార్టీ సభ్యులుగల కామాటిపురంలోని భావనాదాగోలో మీటింగు పెట్టారేమిటి? వాస్తవానికి వర్లీలోయున్న తెలుగు కామ్రేడ్స్‌లో, 'యిద్దరో ముగ్గురో తప్ప' మొత్తం పార్టీ తెలుగు కామ్రేడ్సంతా జాతీయ సమితి నాయకత్వాన్నే బలపరుస్తున్నారు.

ఇట్లు,
మిట్టపల్లి చంద్రయ్య
వర్లీ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు.

కాగజ్‌నగర్‌లో తిండిగింజల రవాణా

అయ్యా,

నిరిపూర్‌తాలూకా కాగజ్‌నగర్ కంపెనీలో పనిచేసే కార్మికులు కాక దాదాపు 18,000 ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రజల కొరకై ప్రభుత్వపు చౌకడిపోలు ఈనెల 4 వ తేదీ నుండి 4 దుకాణములు పనిచేస్తున్నాయి. రూపాయకు 2 కిలోల బియ్యం చొప్పున, రూపాయకు 3 కిలోల గోధుమలు, జొన్నలు చొప్పున ఇవ్వవలెనని పైనుంచి ఆర్డరు కలదు. కాని ఇప్పుడు డిపోదారులుమాత్రం రూపాయకు 2 కిలోలబియ్యం, రూపాయకు 2 కిలోల గోధుమలు, జొన్నలు చొప్పున మాత్రమే ఇవ్వగల్గుతున్నారు. అదికూడా మిట్టమధ్యాహ్నం అనగా 12 గంటలనుండి 3-30 గంటలవర కిచ్చి ఆపుచేయుచున్నారు.

అంతేకాక లేవి 6-6-64 శనివారం రోజున ఆ మాత్రం నడుపాయుటకూడా లేకుండా పటుందాని కొక్కంటికి ఒక రూపాయకు ఒక కిలో గోధుమలు, ఒక కిలో బియ్యం మాత్రం ఇచ్చుచున్నారు. అది కూడా తెల్సినవారికే, కాని పై అధికారులు పై విషయాలు వివరించి తగిన దర్యాప్తు తీసుకొని అధికముగా చౌక బియ్యపు డిపోలు తెరచి పేద ప్రజలను తిండి గింజల కటకటలేకుండా చూడగలరని మా ప్రార్థన.

ఇట్లు,
యం. తిరుపతిరావు

కవేకల్లు పంచాయతీ ఎన్నికల్లో అవకతవకలు

అయ్యా,

అనంతపురంజిల్లా రాయదుర్గం తాలూకా కవేకలు గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులైన శ్రీ లక్ష్మా చిన్నపరెడ్డిగారు జోక్యము కల్పించుకొని ఎన్నో అక్రమాలను జరిపినారు. ముందర కాంగ్రెసు పైనిలబెట్టుపై పోటీచేసిన అభ్యర్థి నామినేషన్‌లో ప్రతిపాదకుని తండ్రిపేరు తప్పుగా వున్నదని అభ్యంతరం తెచ్చినారు. అసలు ప్రతిపాదకుడే తన తండ్రి పేరు పొరపాటుగా వున్నదని ఆఫీసరుకు తెలిపినాడు. దానికి ఆఫీసరు ఒప్పుకొన్నాడు. కాని భోజనానంతరం నామినేషన్‌ను రోసివేశారు.మెందర్ధపరం ఆర్. డి. ఓ.కు అపీలుచేసి గెలిచినాడు. తరువాత కూడ మిగిలిన అభ్యర్థులను తమ అనుచరులే వత్తిడి చేయించినారు. ఎన్నికలలో గ్రామ ముఖులను తన అనుచరులచే వీధి వీధి తిరిగి ప్రచారము చేసినారు. ఎన్నికల రోజున (21-5-64, జనసభ్యులారా, గ్రామ మన నాణ, కరణమూ మొదలైనవారు పోలింగ్ స్టేషన్ దగ్గర వచ్చి కూర్చున్నారు. వారి అనుచరులు దట్టవ్యతిరేకముగా ప్రచారం చేసినారు. పోలింగులను రిపోర్టు చేసినా కూడా ఏమి దర్యాప్తులేదు. 10 వ నియోజకవర్గం బూత్‌లో ఇద్దరు శ్రీలను బూత్‌లోపల కూర్చోపెట్టినారు. వారు వచ్చిన పోటీదారుగార్ల బ్యాలెట్ పేపర్లు యిప్పించుకొని వారే స్వయముగా అధికార అభ్యర్థి గుర్తుకు గుర్తు వేసి మరచి ఓటరుచేతికి యిచ్చి బ్యాలెట్ పెట్టెలో వేయించినారు. ఇవి గాక, అక్కడ నీళ్ళు కూడా లేదు. నీళ్ళులేనందున ఒక ఓటరు బ్యాలట్ పేపరుమీద బొటనవ్రేళ్ళగుర్తుపెట్టి ఓటు వేసినారు, ఆ ఓటరు బయటకురాగానే బొటన వ్రేళ్ళకు సిరాచూచి ఏమంట వట్టుకొని అవగగా అక్కడ నీళ్ళు లేదు అని ఆ ఓటర్ చెప్పినాడు. వెంటనే ఆఫీసరు, ఏజంటు బూతులోకి పోయినూరుగా అక్కడనీళ్ళుకేదు. ఆ నీళ్ళుబోతల కూర్చున ఇద్దరు స్త్రీలవద్ద వున్నవి. అప్పుడే ఎన్నికల అధికారికి తన ఎన్నిక చాల అవకతవకలతో జరిగినదని పోలింగునిలిపివేయవలెనని వ్రాతమూలకముగా అర్థియిచ్చినారు. కాని ఆ అర్జీని అతనినిరాకరించినారు. అందువల్ల మేము వాకౌటుచేసినాము అన్. డి. ఓ. కు టెలిగ్రాం యిచ్చినాము. ఆ ఆఫీసర్‌కుకూడా టెలిగ్రాం యిచ్చినాము. అతను అట్లనే పోలింగు జరుపుకొన్నాడు.

ఇట్లు,
కె. హనుమంతరెడ్డి,
కణేకల్లు.

కోసం పోరాడే ఒక గొప్ప యోధుడుగా గుర్తించాడు. ఆ మహోత్సవకు వచ్చిన ప్రతినిధులం దర్శి అయన అభ్యర్థించినారు. వారిలో ఎంతో సిరావంచరంగాను, వివేకవంతంగాను మాట్లాడాడు.

ఆ తరువాత ఢిల్లీలో జరిగిన ఆసియా రచయితల మహోత్సవ సమావేశాలుకూడ నెహ్రూ హాజరయ్యారు. ఆ రాజకీయవేత్తను ఎన్ని విషయాలలో అభిప్రాయపడో అని చూసి ఆశ్చర్యపడనివారుండరు. ఆయన రాజనీతిజ్ఞుడు, తత్వశాస్త్రవేత్త, కవియత. 1944 అహమ్మద్ నగర్ జైలులో నుండగా ఆయన రచించిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే ప్రఖ్యాత గ్రంథం మా సోవియట్ ప్రజలందరికీ సుపరిచితమే.

శాంతిని గట్టిగా బలపర్చిన వాడూ, గొప్ప హృదయం గలవాడూ అయిన జవహర్‌లాల్ నెహ్రూ జీవితమంతా, రష్యనులో సహోద్యోగులైన ప్రజలకు ప్రియతమమైనది.ఆయన మరణానికి భారత ప్రజలతోపాటు మేమంతా గాఢ సంతాపాన్ని పొందుతూ, ఆ మహానీయుని సంస్మరణార్థమై శిరస్సులు వంచుతున్నాము. (సోవియట్ వార్తాసంస్థ.)

నెహ్రూ స్మృతికి అపచారం

అయ్యా,

తన అంత్యక్రియలు శ్రాద్ధ కర్యకాండలతో జరుపవద్దని, తనమతవిశ్వాసంలేనిమంత్రాలతో ఇవి జరపడం ఆత్మనిందన పరచడంగ అవుతుందని తన వీలునామాలో వ్రాసిన కీర్తిశేషులు నెహ్రూగారు మంత్రాలతో శ్రాద్ధకర్య చేయడం, ఆయన స్మృతికి తీవ్రమైన అపచారం. ఇందుకు ఎవరు బాధ్యులో భారత ప్రభుత్వం ప్రకటించడం అవసరం. నెహ్రూ అంత్యక్రియలు వైదిక మంత్రాలతో జరగడం విన్న దేశప్రజలకు, చివరిదశలో నెహ్రూ భావాలు మారిపోయాయేమో అనే అనుమానం కలిగింది, కాని ఆయన వీలునామా ప్రకటించిన తరువాత ఆ భయ

గ్రామాలకు నూతనపాలకులుగా ఎన్నుకోబడిన పంచాయతీదార్లు

విజయవాడ, జూన్ 9

విజయవాడ తాలూకా గొల్లపూడిపంచాయతీ కలు ఈ నెల 4 వ ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. కాని పోటీలు తీవ్రంగానే జరిగాయి.

ప్రస్తుతంవున్న ప్రెసిడెంటు శ్రీకృష్ణమూర్తిని ఓడించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ గ్రామ కమ్యూనిస్టు గెలుపు సహాయంతో 11 సీట్లల్లోను, 8 సీట్లు సంపాదించి శ్రీ కృష్ణమూర్తి విజయం సాధించారు.

అధ్యక్షులుగా శ్రీ బొమ్మసాని కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, ఎన్నికయినారు. మిగిలిన సభ్యులు శ్రీయుతులు పోట్ల శివరామయ్య, యడవల్లి యేసుదాసు, ఆదిమిద్దు వెంకటాచలం, బందెల చినవెంకయ్య, మిరియాల పాపయ్య, శ్రీమతి పున్నా లలితాంబ, శ్రీ వడ్లమూడి సీతారామస్వామి, శ్రీ వల్లూరు వెంకటేశ్వరరావు, శ్రీమతి వడ్లమూడి అలివేలుమంగమ్మ.

తాడేపల్లి

తాడేపల్లి గ్రామ మేజరు పంచాయతీ గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెసు పరిపాలనలో నున్న పంచాయతీలో ప్రస్తుతం కమ్యూనిస్టులు గెలుపొందారు. పుంగళగిరి సమితి అధ్యక్షులవారు, ఇప్పటికి రెండు దఫాలుగా తాడేపల్లి పంచాయతీ ప్రెసిడెంటుగానూ ఉన్న శ్రీ ఆకుల రత్నలింగేశ్వరరావుగారు ప్రెసిడెంటు ఎన్నికలలో ఓడిపోయారు. శ్రీ మేకా అమరారెడ్డి (కమ్యూ) అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్. కనకయ్య ఎన్నికైనారు.

మేడరమెట్ల

ఒంగోలు తాలూకా మేడరమెట్ల పంచాయతీకి శ్రీ మన్నె సీతారామయ్య అధ్యక్షులుగానూ శ్రీ పోకూరి రాములు ఉపాధ్యక్షులుగానూ, శ్రీయుతులు శింగంనేని వెంకటేశ్వర్లు, కర్నాటి లాలాకృష్ణయ్య, వోగూరి సుబ్బయ్య, యిూదర పిన్నయ్య, యర్రం వెంకట్రామిరెడ్డి, పున్నా వెంకటప్పయ్య, గోరి వెంకట సుబ్బయ్య దాసు వరపు బంగారు, సూతలపాటి కోటమ్మగార్లను సభ్యులుగానూ ఎన్నుకున్నారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డతాలూకాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి గణనీయమైన విజయాలు లభించాయి. ఓటులంపల్లె, ఆలమూరు, బాచేపల్లె గ్రామాల ఎన్నికల్లో తీవ్రమైన పోటీ జరిగింది. 1959 లో ఆలమూరు, బాచేపల్లెగ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ ఓడిపోయింది. ఓటులంపల్లెలో పార్టీకి రాజీనామా యిచ్చిన తాలూకా పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డిగారి తోటి పోటీ చెయ్యాల్సివచ్చింది. ఓటులంపల్లె గ్రామ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పల్లె పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయినారు. మొత్తం 9 సీట్లలో ఏడు సీట్లు పార్టీతో కలిసి పోటీచేస్తున్న మిత్రులకు లభించాయి. ఆలమూరులో తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ పెట్టి నరసింహులుగారు వెంకటగా ఎన్నికైనారు. మొత్తం 9 సీట్లలో నిలుచు శ్రీ పెట్టి నరసింహులుగారికి అనుకూలంగా నచ్చినవి.

కోవెల్లి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులలో ఒకరైన శ్రీ కరెపు నాగన్నగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. 6 సీట్లు కమ్యూనిస్టులకు, దాని మిత్రులకు లభించాయి.

చిన్నవంగలి గ్రామంలో పార్టీ సభ్యులు శ్రీ బొగ్గుల దానగిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆళ్ళగడ్డపట్టణంలో జరిగిన ఎన్నికల్లో సిటిజన్స్ ప్రంటు అభ్యర్థి శ్రీ యస్. వీ. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. పౌర సంఘానికి 9 సీట్లు: యితరులకు 4 సీట్లు వచ్చినవి. అవతలిగ్రూపుకు నాయకత్వం వహించిన శ్రీ సోముల చిన్న సుబ్బారెడ్డిగారు కూడ ఓడిపోయినారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులలో ఒకరైన శ్రీ టి. బాల సుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఎర్రగుంట్ల గ్రామంలో 1956 లో ప్రెసిడెంటుగా పుండిన 1959 లో ఓడిపోయిన శ్రీ గురురెడ్డి 1959 ఎన్నికల్లో గెలిచిన శ్రీ సుబ్బారెడ్డిగార్లు ఏకగ్రీవంగా ఎన్నికల్లో పాల్గొన్నారు. వీరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ బలపరచిన శ్రీ గొబ్బూరు కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. సుబ్బారెడ్డి, గురుడెడ్డిగార్లగ్రూపుకు మొత్తం 9సీట్లలో 3సీట్లు మాత్రమేలభించాయి.

యాళ్ళూరు గ్రామంలో గ్రామంలోని పెత్తందారి వర్గం పాహాన్య ప్రజలకు పంచాయతీలో స్థానం లేకుండా చెయ్యాలనుకున్న ప్రయత్నం అరికట్టబడింది. ఇద్దరు హరిజనులు పోటీ లేకుండా ఎన్నికయినారు. రెండు సీట్లు మినహా మిగతా అన్ని సీట్లలో పెత్తందార్లప్రతినిధులు ఓడిపోయారు. గ్రామ కమ్యూనిస్టు పార్టీ ముఖ్యులు శ్రీ మార్కు సంజీవరాయుడు శ్రీ పట్టె దుంజుల సుబ్బరాయుడు పంచాయతీ సభ్యులుగా ఎన్నికయినారు. పార్టీతో కలిసి పెత్తందార్లను వ్యతిరేకించిన శ్రీ కందుకూరు సుబ్బరాయుడు, శ్రీ శివ నాగిరెడ్డిగార్లు కూడా పంచాయతీ సభ్యులుగా ఎన్నికయినారు. శ్రీ తులసిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. (వి. వి.)

తెనాలి

తూర్పుగోదావరిజిల్లా తెనాలి పంచాయతీలో గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెసు పరిపాలనలో నున్న పంచాయతీలో ప్రస్తుతం కమ్యూనిస్టులు గెలుపొందారు. పుంగళగిరి సమితి అధ్యక్షులవారు, ఇప్పటికి రెండు దఫాలుగా తాడేపల్లి పంచాయతీ ప్రెసిడెంటుగానూ ఉన్న శ్రీ ఆకుల రత్నలింగేశ్వరరావుగారు ప్రెసిడెంటు ఎన్నికలలో ఓడిపోయారు. శ్రీ మేకా అమరారెడ్డి (కమ్యూ) అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్. కనకయ్య ఎన్నికైనారు.

మేదరమెట్ల

ఒంగోలు తాలూకా మేదరమెట్ల పంచాయతీకి శ్రీ మన్నె సీతారామయ్య అధ్యక్షులుగానూ శ్రీ పోకూరి రాములు ఉపాధ్యక్షులుగానూ, శ్రీయుతులు శింగంనేని వెంకటేశ్వర్లు, కర్నాటి లాలాకృష్ణయ్య, వోగూరి సుబ్బయ్య, యిూదర పిన్నయ్య, యర్రం వెంకట్రామిరెడ్డి, పున్నా వెంకటప్పయ్య, గోరి వెంకట సుబ్బయ్య దాసు వరపు బంగారు, సూతలపాటి కోటమ్మగార్లను సభ్యులుగానూ ఎన్నుకున్నారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డతాలూకాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి గణనీయమైన విజయాలు లభించాయి. ఓటులంపల్లె, ఆలమూరు, బాచేపల్లె గ్రామాల ఎన్నికల్లో తీవ్రమైన పోటీ జరిగింది. 1959 లో ఆలమూరు, బాచేపల్లెగ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ ఓడిపోయింది. ఓటులంపల్లెలో పార్టీకి రాజీనామా యిచ్చిన తాలూకా పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డిగారి తోటి పోటీ చెయ్యాల్సివచ్చింది. ఓటులంపల్లె గ్రామ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పల్లె పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయినారు. మొత్తం 9 సీట్లలో ఏడు సీట్లు పార్టీతో కలిసి పోటీచేస్తున్న మిత్రులకు లభించాయి. ఆలమూరులో తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ పెట్టి నరసింహులుగారు వెంకటగా ఎన్నికైనారు. మొత్తం 9 సీట్లలో నిలుచు శ్రీ పెట్టి నరసింహులుగారికి అనుకూలంగా నచ్చినవి.

కోవెల్లి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులలో ఒకరైన శ్రీ కరెపు నాగన్నగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. 6 సీట్లు కమ్యూనిస్టులకు, దాని మిత్రులకు లభించాయి.

చిన్నవంగలి గ్రామంలో పార్టీ సభ్యులు శ్రీ బొగ్గుల దానగిరెడ్డిగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆళ్ళగడ్డపట్టణంలో జరిగిన ఎన్నికల్లో సిటిజన్స్ ప్రంటు అభ్యర్థి శ్రీ యస్. వీ. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. పౌర సంఘానికి 9 సీట్లు: యితరులకు 4 సీట్లు వచ్చినవి. అవతలిగ్రూపుకు నాయకత్వం వహించిన శ్రీ సోముల చిన్న సుబ్బారెడ్డిగారు కూడ ఓడిపోయినారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులలో ఒకరైన శ్రీ టి. బాల సుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

